ఈ రోజు సదస్సులోని వాక్యాలు " ఆనందమయజీవితం గడపటం ఎలా ? అనేది ప్రస్తుతము ప్రపంచం ముందున్న ప్రశ్న. సూర్యునికి వెన్నుజూపి ముందుకు పోయినప్పుడే సమస్య వస్తుంది. " పూజ్య బాబూజీ 20.02.1972. వ.సం. చెన్నపట్టణములో యోగాశ్రమ భవన ప్రారంభ సందర్భంగా ఇచ్చిన సందేశము లోనిది.(అమృతవర్షణిpage no. 157. 2004 edition).

అందరము ఆనందకరమైన జీవితాన్ని కోరుకొంటాము. కానీ నేడు ప్రపంచం భౌతికపరమైన కోరికలు తీరుట వలనే ఆనందం వున్నదని భావిస్తూ,అవి నెరవేర్చుకొనుటకు తాపత్రయపడుతూ, దాని కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. కోరికలకుఅంతే వుండదు. ఒకటి తర్వాత మరొకటి. అవి నెరవేరకపోతే నిరుత్సాహము, దుఖంకలుగుతుంది. దీనికి కారణం సత్య అసత్య, శాశ్వతము,తాత్కాలికము,నిజమైనది,అవాస్తవం,అనే వివేకంలేకపోవటమే. భౌతిక మైన కోరికలు ఉన్నతమైన ఆధ్యాత్మికస్థితులయొక్క అనుభవాలు గుర్తించుటలో అడ్డుతగులుతున్నాయని, భౌతికపరమైన ఆనందంతాత్కాలికానందమే కానీ,శాశ్వతానందం కాదనే అవగాహన లేకపోవడమే. నిజమైన ఆనందంమనస్సు ఆధ్యాత్మికత వైపు తిరిగినప్పుడే సాధ్యపడుతుందని, జీవితానికిఆధ్యాత్మికత, భౌతికత్వము రెండూ ఒక పక్షి కి రెండు రెక్కలు వంటివి అని,భౌవితికము, ఆధ్యాత్మికతతో ముడిపడినప్పుడే మనస్సు కుదుట పడివితిక్షణాజ్ఞానాన్ని పొంది అనుకూల, ప్రతికూలల వివేకం పొంది కోరికలునియంత్రించబడి తృప్తికరమైన జీవనంలో ఆనందాన్ని పొందగల్గుతామని పూజ్య బాబూజీచెప్పారు.

మనస్సు ఆధ్యాత్మికత వైపు మళ్ళీంచటం సులభమైన పని కాదు. మనకు దైవ కృప వలనసమర్ధవంతుడైన గురువు లభించినప్పుడు మాత్రమే అది సాధ్యం ఔతుంది. గురువర్యులశిక్షణ లోని విశిష్టత ఆధ్యాత్మిక జీవనము, ప్రాపంచిక

జీవనము సమాంతరంగానడుస్తుంది. భౌతికము,ఆధ్యాత్మికము రెండింటిని ఆయనకు అర్పణ చేయవలెను. మనము సూర్యునికి అభిముఖంగా నిల్చున్నచో మనకు వెలుతురులభిస్తుంది. కానీ సూర్యునికి వెన్నుజూపి నిల్చున్నచో మనకు చీకటి లభిస్తుంది.అనగా మన ప్రయత్నము చేతనే మనకు వెలుగు, చీకటి లభించుచున్నవి. మనకు సూర్యుడైన (అంత కన్న ఎక్కువైన విశిష్టమూర్తి మన మాష్టరు ) మన మాష్టరు ముందు open heart(తెరచిన హృదయంతో ) వున్నచో ఆయన నుంచి వచ్చే దివ్యకిరణాలు మన హృదయాల లోనికి జొచ్చుకొని పోతాయి. సాధనలో Meditation, Satsanghs, individual sittings లోమనం లయావస్థను, తేలికతనాన్ని, expansion peace calmness మొదలుగునవిపొందుతాము. కానీ కొన్నిసార్లు dryness, restlessness, శూన్యత (null)గా కూడా ఉంటుంది. అప్పుడు sub conscious లో అవివేకం తో మాష్టరు నుంచి ఏదోexpect (ఆశిస్తాము ) చేస్తాము. అలాకాకుండా మాష్టరు ముందు open heart తో తలవగ్గికూర్చోగల్గాలి. Pujya Sri Rev.Bro KCN garu చెప్పినట్లు ఒక బిక్షగాడు లాగామాష్టరు ముందు కూర్చోవాలి. మాష్టరు work కి మనం అడ్డుపడనివారమై వుండాలి. నీనిజస్వభావము ఒక దాసుడు లాగా వుండటమే. ఆధ్యాత్మికపరమైన greedy,craving కన్నా, సాధనపరమైన craving వుండాలి. ఎందుకంటే సాధన నీ బాధ్యత అయితే, ఆధ్యాత్మికత నా బాధ్యత అంటారు పూజ్య బాబూజీ. మనకు వచ్చేది ప్రతిది positive గాని negative గాని అదిపూర్వకర్మల ఫలితమని,అవి Divine blessings అని భావించి మాష్టరు ముందు openheart తో వుండగల్గాలి. అందువలన 5th, 6th, 7th commandments మీద అవగాహనపెరిగి,ఆనందం గా follow అవ్వగలము.

ఈ మధ్య ఒక సోదరుడు పంపిన message మీతో క్లుప్తంగా పంచుకోంటాను.

భగవంతుడు పూర్ణుడు 'O'

0+0 = 0.

0-0 = 0.

అంటే సున్నా దేనితో కలిస్తే, అదిగా మారిపోతోంది. మనం దేనితో కలుస్తామొ దానిలాగా మారిపోతున్నాము. మనలోని దైవత్వం ఎదుటివారిలో ఏ గుణానైతే చూస్తామొ,దానిలాగా react ఔతున్నాము.అలాకాకుండా మనం మనలోని దైవత్వంతో ప్రతి జీవిలోను, మనిషిలోని ఉన్న దైవత్వం తో అనుసంధానమైతే అన్ని వేళలా సూర్యునికి అభిముఖంగా వుండవచ్చు.

సూర్యుడు ఎప్పుడూ వెలుగుతూనే వుంటాడు. ఆయన కాంతినిపూర్తిగాపొందటానికి మనం మనలో ఆవరించి వున్న మేఘాలను తొలగించుకోవాలి. అవితొలగాలి అంటే పూజ్య బాబూజీ గారి సహజమార్గ పద్ధతిని మనసా,వాచా,కర్మణా ఆచరించాలి.

మాష్టరు మనకు 3 'S' యిచ్చారు. అవి మన జీవితాల్లో implimentation చేయ్యాలి.సేవ ను పొందటం కంటే సేవ చేయ్యటం లోనే ఆనందం ఉందని మనం గ్రహించాలి. నీటిబొట్టు మహాసముద్రంలో లయమైనప్పుడు తనకు తానే మహాసముద్రంగా మారిపోతుంది. మన మందరం ఎల్లప్పుడూ మాష్టరుకి అభిముఖంగా వుండి, ఆయన యొక్కఆనంద సాగరంలో మునిగి వుండి మన జన్మ ను సార్థకం చేసుకోవాలి అని, ఇప్పటికైనా మనఉద్యానవనాలలో నర్గీస్ పుష్పం కళ్ళు తెరవాలని, మన అందరము ఒక పసుపు కొమ్ముదొరికిన వ్యాపారి

లాగా ఆనందంగా ఉండి, అనంతంవైపు ప్రయాణం ఇంకా వుందని గుర్తుపెట్టుకొంటామని, మాష్టరుకు చెప్పుకొంటూ, కృతజ్ఞతలుతెలుపుకొంట్టూన్నాను.

ప్రణామాలు

M. S. Lakshmi.